ప్రజాశక్తి

సోమవారం 10 ఏప్రిల్ 2023

5

నంద్యాల





మల్లన్నను దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదివారం దర్శించుకున్నారు. మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు వేదపండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

లాభసాటిగా నిమ్మ

- భారీగా పెరిగిన ధరలు
- బస్తా రూ 5 వేలకు పెరిగే అవకాశం
- వేసవి కావడంతో డిమాండ్

ప్రజాశక్తి - చాగలమర్రి

వేసవిలో నిమ్మకాయలకు డిమాండ్ ఉంటుంది. ప్రజలు నిమ్మరసం ఇష్టంగా తాగుతారు. షర్బత్, మజ్జిగలో ఎక్కవగా వాడుతుంటారు. నిమ్మ లో సి విటమిన్ ఎక్కువగా ఉండటంతో వినియోగం కూడా ఎక్కువే. దీంతో ప్రస్తుతం 40 కిలోల నిమ్మకాయల బస్తా రూ 3 వేలు పలుకుతోంది. ఇది రూ5 వేల వరకు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. ధరలు భాగా పెరిగే అవకాశం ఉన్నా చెట్లకు కాయలు లేవని రైతులు అంటున్నారు. నంద్యాల జిల్లాలో 587 హెక్టార్లలో నిమ్మ సాగు చేశారు. ఆళ్లగడ్డ మండలంలో 1200 ఎకరాలు, చాగలమర్రి మండలంలో 130 ఎకరాలు, రుద్రవరంలో 20 ఎకరాలు, శిరివెళ్లలో 3 ఎకరాలు, దొర్నిపాడులో 3 ఎకరాల్లో నిమ్మసాగు చేశారు. ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టి నిమ్మ తోటలను సాగు చేస్తున్నారు. కరోనా సమయంలో నిమ్మ తోటలు సాగు కాలేదు. ప్రస్తుతం బోరు బావుల వద్ద మాత్రమే రైతులు సాగుచేస్తున్నారు. గత ఏడాది వరకు నిమ్మకాయలను వ్యాపారులు ప్రతిరోజూ 200 బస్తాలను కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కడప, అనంతపురం, చిత్తూరు తదితర నగరాలకు ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం దిగుబడి తగ్గిపోవడంతో రోజుకు కేవలం 30 బస్తాలు మాత్రమే వస్తున్నా యి. ధరలు ఉన్నా కాయలు లేవని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో రూ.250 నుంచి రూ.300 మాత్రమే ఉన్న ధరలు ఈనెలలో అమాంతంగా పెరిగాయి. ధరలు పెరగడంతో ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కొందరు వ్యాపారులైతే పొలాలను కౌలుకు తీసుకున్నారు. నెల క్రితం ధర లేక డీలా పడ్డ నిమ్మ రైతులు ఇప్పుడు కాలం కలిసొచ్చిందని ఉన్న కాయలను కోసి విక్రయిస్తున్నారు.



నిమ్మకాయలను కోస్తున్న కూలీలు



రెండు కాయలు రూ 10

గ్రామాలలో చిరు వ్యాపారులు రెండు నిమ్మకాయలను పది రూపాయలు వరకు విక్రయిస్తున్నారు. తోటల వద్దకు వెళ్ళి రైతుల దగ్గర కొని విక్రయిస్తున్నారు. రంజాన్ మాసం కావడం వల్ల కూడా ధరలు పెరిగాయని అంటున్నారు.

ధరలు పెరగడం ఆనందదాయకం



4 ఎకరాల్లో నిమ్మ సాగు చేశా. ధరలు పెరగడం వల్ల ఊరట లభించింది. తోటను రూ.2.50 లక్షలకు కౌలుకు ఇచ్చాను. మంచి ఆదాయం రావడంతో ఆనందంగా ఉంది.

- నరసింహుడు, రైతు, మల్లేవేముల

మార్కెట్ సౌకర్యం కల్పించాలి



నిమ్మకు మార్కెట్ లేకపోవడంతో ఒక్కోసారి వ్యాపారులు చెప్పిన ధరకే విక్రయించాల్సి వస్తోంది. రైతుల కంటే వ్యాపారులకే అధిక లాభాలు వస్తున్నాయి. నిమ్మకాయలను విక్రయించేందుకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి.

- జయరామిరెడ్డి, రైతు, చక్రవర్తులపల్లె

నేటి నుండి 'ఉపాధి' పనులు ప్రారంభం

- గత 5 ఏళ్లలో ఎప్పడు లేని విధంగా పనులు
- ప్రతి పేద కుటుంబానికి పని
- ప్రజాశక్తితో ఉపామీ పథకం జిల్లా అధికారి ఆర్.రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



నంద్యాల జిల్లా ఏర్పాటయిన తర్వాత ఐదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా కనివిని ఎరుగని రీతిలో ఉపాధి పనులు కల్పించాం. 2022 -23 సంవత్సరానికి 78 లక్షల పనిదినాలు టార్గెట్ కాగా 70,42397 పనులు కల్పించాం. జిల్లాలో రబీ సాగులో జొన్న, మిరప , వరి సాగులో ఏప్రిల్ వరకు కూలీలు ఉండటం వలన అటువైపు వెళుతుండడంతో ఆ మిగిలిన పని దినాలు కల్పించలేకపోయాం. ఈనెల 10నుంచి ఉపాధి హామీ పనులను ముమ్మర ంగా ప్రారంభిస్తాం.' అని ఉపాధి హామీ పథకం జిల్లా అధికారి ఆర్.రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ముఖాముఖితో మాట్లాడారు. జిల్లాలో జరుగుతున్న పనులపై ఆయన వివరించారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే...

జిల్లాలో ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయి?

పిడి: జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయి.. ఈ సోమవారం నుండి పనులు మరింత ఊపందుకొనే అవకాశం ఉంది.

ఉపాధి కూలీలకు ఎన్ని పనులు కల్పించారు?

పిడి: నేటి వరకు రికార్డు స్థాయిలో పనులు కల్పించారం. గత ఐదేళ్లలో ఎన్నడు లేని విధంగా 70 లక్షల 42 వేలపైగా ఉపాధి పనులు కల్పించాం.

ఉపాధి పనుల్లో ఎలాంటి పనులు చేయిస్తున్నారు?

పిడి: రైతాంగానికి ఉపయోగపడేలాగా పనులు చేయిస్తున్నాం. ముఖ్యంగా పంట కాలువల పనులు చేయిస్తున్నాం. పంట కాలాల పనులు ముఖ్యంగా డోన్ ఏరియాలో జరుగుతున్నాయి. మిగిలిన తాలుకాల్లో ఇరిగేటెడ్ ఉన్నందున పనులు జరగడం లేదు. రైతులు వేసుకున్న పంటలు అయిపోయిన తర్వాత పనులు ప్రారంభిస్తాం.

ఉపాధి కూలీలకు కూలి రేట్లు ఎలా ఉన్నాయి?

పిడి: జిల్లాలో ఆవరేజ్‌గా రూ.210 ప్రతి కూలీకి పడుతుంది.. కొన్ని మండలాలు దొర్నిపాడు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి వంటి మండలాల్లో ఆవరేజ్‌గా రూ.220 నుండి రూ.225 వరకు కూలీ పడుతుంది.

కూలి ఏమైనా పెరిగే అవకాశం ఉందా?

పిడి: ఈ ఏడాది రూ.272కు కూలి పెంచాం. గతంలో రూ.257ఉండేది.15 రూపాయలు పెరిగి ంది. నిర్ణీత సమయంలో నిర్ణీత కొలతలు ప్రకారం వచ్చి పనులు చేస్తే మంచి కూలీ పడుతుంది.

పని ప్రదేశాల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

పిడి: పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తు న్నాం. ముఖ్యంగా షెడ్లు ఉంటుంది. కూలి ఉపాధి కూలీలకు ప్రమాణస్థితి కోసం ఫస్ట్ ఏడు బాక్సులు ఒఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందుబాటులో ఉంచుతున్నాం. మంచినీళ్లు కూలీల ఇంటి నుండి తెచ్చుకోవాలి.

ఉపాధి కూలీలకు పనిముట్లు ఇస్తున్నారా?

పిడి: గతంలో బడ్జెట్ ఉన్నప్పుడు ఉపాధి కూలీలకు పని పరికరాలు గడ్డపార, తట్టలు ఇచ్చేవారు. ప్రస్తుతం బడ్జెట్ లేనందు వలన పని ముట్లు ఇవ్వడం లేదు.. వాటికీ బడ్జెట్ వస్తే ఇస్తాం.

జిల్లాలో అమృత సరోవర్ పరిస్థితి ఏమిటి? వివరించగలరు!

పిడి: అమృత్ సరోవర్ కింద ప్రతి జిల్లాకు 80 ట్యాంకులు కట్టాలని టార్గెట్ ఇచ్చాం. అందులో జిల్లాలో 80 శాతం టార్గెట్ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. ప్రతి చెరువులో 10 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తీసి నీటిని నిల్వ ఉంచేలా చేయడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయి..

జిల్లాలో ఎన్ని జరుగుతున్నాయి? ఎక్కడెక్కడ!

పిడి: జిల్లాలో 26 ట్యాంకులు పూర్తి చేయడం జరిగింది. 42 వివిధ దశల్లో పనులు జరుగుతున్నా యి. మరో 43 మే నెల టార్గెట్ గా పెట్టుకున్నాం.

హార్టికల్చర్ కు ఎన్ని ఎకరాలకు టార్గెట్ పెట్టుకున్నారు?

పిడి: ఉపాధి హామీ పనులను హార్టికల్చర్, సెరికల్చర్ లో కూడా అనుసంధానం చేయడం జరిగింది రైతులు నర్సరీలు పెంచుకునేందుకు మూడు సంవత్సరాల నిర్వాహనకు ఉపాధి హామీ పథకం కింద ఆ శాఖలకు కూడా నిధులు ఇచ్చాం. మునగ తోటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం.

సెరికల్చర్ లో ఏఏ పనులకు ఉపాధి నిధులు మంజూరు చేస్తున్నారు?

డిడి: సెరికల్చర్‌కు తమ వాటాగా 10 లక్షల లోపు యూనిట్‌కు రూ.3 లక్షలు నిధులు మంజూరు చేస్తారు. షెడ్లు, ప్లాంటేషన్‌కు ఇస్తున్నాం.



ఉపాధి పనులు కల్పించాలి : వ్యకాసం



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. బేతంచెర్ల మండలంలోన పలు గ్రామాల ప్రజలు పనుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లుతున్నారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్ ఈశ్వరయ్య, బేతంచర్ల పట్టణ కార్యదర్శి ఎన్.హైమావతి అన్నారు. ఆదివారం బనగానపల్లి మండలం కైప,దోసకాయల వెంకటాపురం,గ్రామాల సమీపంలో పండు మిరప కాయలు కోయడానికిపోయిన కూలీల సమస్యలను వారు తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ కొందరి రాజకీయ నాయకుల స్వలాభం కోసం బేతంచెర్ల, బుగ్గానిపల్లె గ్రామాలను నగర పంచాయతీ చేసి వ్యవసాయ కార్మికుల జీవనోపాధిపై దెబ్బ కొట్టారన్నారు. చాలీచాలని వేతనాలతో మా కుటుంబ పోషణ జరగడం లేదన్నారు. ఆర్.ఈశ్వరయ్య, ఎన్.హైమావతి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పట్టణాలలో ఉండబడిన వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోతే సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం ప్రతి వ్యవసాయ కార్మికునికి కనీస వేతనం అరు వందల రూపాయలు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బేతంచర్ల నగర పంచాయతీలోని వ్యవసాయ కార్మికులు వలసలు పోయే సందర్భంలో ఏదైనా ప్రమాదవ శాత్తు ప్రమాదం జరుగుతే ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బేతంచర్ల నగర పంచాయతీలోని బేతంచెర్ల బుగ్గానపల్లె గ్రామాలలోని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు కల్పించి కూలీలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగాలంటే మళ్లీ ఆదరించండి

- ఎంపి పోచం బ్రహ్మానంద రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్ళీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని నంద్యాల పార్లమెంటు సభ్యుడు పోచం బ్రహ్మానందరెడ్డి అన్నారు. నంద్యాల మండల పరిధిలోని చాబోలు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న మా నమ్మకం అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారము నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచం బ్రహ్మానంద రెడ్డి భుజాన వైసిపి సంచి వేసుకొని వీధి వీధిలో ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచం బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామానికి సచివాలయ వ్యవస్థను, రైతులకు ఆర్బికేలను, ఆరోగ్య కేంద్రం, పాల కేంద్రాలు లాంటివి గ్రామ అభివృద్ధి కొరకు స్థాపించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్ళీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం అనే స్టిక్కర్ ఇంటి గుమ్మాలకు అంటించారు. గ్రామ సర్పంచ్ కడియం మౌనిక ఇంటింటికి వెళ్లి మాట్లా డుతూ వైయస్సార్సి పి ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నయ్య (దావీదు), వైఎస్ఆర్సిపి నాయ కులు నాగ నందరెడ్డి రెడ్డి,బాల హుసేని, అహ్మద్ హుస్సేన్, కడియం తిమోతి,పెద్దకోట్టాల వైఎస్ఆర్సిపి నాయకులు బసవేశ్వర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



ఇళ్లులు తిరుగుతున్న ఎంపీ పోచం బ్రహ్మానంద రెడ్డి



మాట్లాడుతున్న బిసి సంఘం నాయకులు

పూలే విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి : బిసి సంఘం

ప్రజాశక్తి - పాములపాడు

మండల కేంద్రంలో ఈ నెల 16 తేదీ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపెంట రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, జిల్లా కార్యదర్శి పాములపాడు విగ్రహ కమిటీ అధ్యక్షులు ఆర్.ఎస్.ఆర్ గోపాల్ కోరారు. వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ హాజరవు తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

తెలుగు గంగ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన తెలుగుగంగ ఉద్యోగి ఓబులేసు (48) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదివారం రాత్రి గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో ఆళ్ళగడ్డ డిటి రవీంద్ర ప్రసాద్,ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిటీసి పత్తి నారాయణ,వైసిపి నాయకులు శేషురమేష్,వెంకట రమణ,రహమాన్,మాబు,శేషయ్య,తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గంగుల

బిసి ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని అన్ని మసీదులలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణములోని 27 మసీదులలో ఉపవాస దీక్ష విరమించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మాజీ ఎమ్మెల్యే బీసీ ఇచ్చారు. హజరత్ సయ్యద్ అద్దాల్ హుస్సైని ఖాద్రి సాహెబ్, ఆదిల్ హుస్సేన్ ఖాద్రి సాహెబ్ ఫాతేహాలు సమర్పించారు. అనంతరం బిసి జనార్ధన్ రెడ్డి పట్టణంలోని జామియా మసీదులో ముస్లిం సహెూదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ప్రార్ధన చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు టిప్ టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్ ,హాజీ, రఫీ, హర్షద్ ముస్లిం ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముస్లింలకు భోజనాలు వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

బిసి కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చొద్దు

గిరిజన ప్రజా సమాఖ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయం అది గిరిజనుల గొంతు కోసే తీర్మానమేనని, బోయ వాల్మీకులు బెంతు ఓరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేలా శాసనసభలో చేసిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని కోరారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, కన్వీనర్ కరివేన రవీంద్రనాయక్, వైయస్సార్సీపి ఎస్టీ సెల్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయక్, రవీంద్ర నాయక్, గిరిజన సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనుల బతుకులు మరింత చిన్నాభిన్న మవుతాయన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినితి పత్రాలు జిపిఎస్ కమిటీ తరపున అందజేసి ప్రచార యాత్ర కొనసాగిస్తామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ విజయ్ నాయక్, ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయక్, స్వామి నాయక్, యువజన నాయకుడు విక్రమ్ నాయక్ ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘాల నాయకులు

సిఎం జగన్‌తోనే సంక్షేమం

ముమ్మరంగా సాగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లోనూ వైసిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఉంటాయని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎస్. సయ్యద్ మిర్, కన్వీనర్ల అధ్యక్షుడు 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 2వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ మారుబోతుల విజయ్, మూడో వార్డు కౌన్సిలర్ మీర్ యూనిస్ మా భవిష్యత్తు నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 15వ వార్డులో గృహసారథులు రఫిక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి, కన్వీనర్ డీలర్ రమణతో పాటు 19వ వార్డులో వైసీపీ సీనియర్ నాయకులు జయకృష్ణ, కౌన్సిలర్ ముర్తుజా, కన్వీనర్ చంద్రశేఖర్, 24వ వార్డు కౌన్సిలర్ పాణ్యం పార్వతిలు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని, ప్రజల ఇళ్ల దగ్గరికి వెళ్ళినప్పుడు రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో ఇతర చిన్న చిన్న తప్పులను సరిచేసే విధంగా సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వరాల మాలిక్ మోమి న్ వహీద్, మోదీన్ షాలు, పైల్వాన్ కుతుష్, తదితరులు పాల్గొన్నారు.

తరువాయి 6లో..



ఆత్మకూరు: పథకాలు వివరిస్తున్న నాయకులు

అన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించే యాత్రికులకు దేవస్థానం ఏర్పాటుచేసిన అన్నదాన పథకానికి ఆదివారం నాడు హైదరాబాదుకు చెందిన షాబునకర్ ఒక లక్ష 151 రూపాయలు విరాళంగా దేవస్థానానికి అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లుగా దేవస్థానం అధికారులు తెలిపారు.

కారు - బైక్ ఢీ

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని లింగంబోడు సమీపంలోనే సుంకులమ్మ గుడి సమీపంలో సమీపంలో మోటార్ సైకిల్ కారు ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం అవుకు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన కృష్ణ కుటుంబ సభ్యులు మోటార్ సైకిల్‌పై బనగానపల్లెకు వస్తుండగా మార్గ మధ్యలో రాళ్ల కొత్తూరు సమీపంలో బనగానపల్లె నుండి అవుకువైపు వెళుతున్న కారు ఢీకొనడంతో కృష్ణ, లక్ష్మి, చిన్నపిల్లవాడు ప్రదీప్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిని బనగానపల్లె వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు సిఫారసు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై జగదీశ్వర రెడ్డి తెలిపారు.



చికిత్స పొందుతున్న బాధితులు

బిజెపిలోకి కిరణ్ కుమార్ రెడ్డి దురదృష్టకరం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరడం దురదృష్టకరం అని, ఎంతమంది కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్లిపోయిన పార్టీకి వచ్చే నష్టమేమి లేదని కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు అన్నారు. ఆదివారం నంద్యాల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తన ఆస్తులు కాపాడుకోవడానికి బిజెపిలో చేరి కాంగ్రెస్ పార్టీ మీద అవాకులు చవాకులు పేల్చడం సరైంది కాదన్నారు. సమావేశంలో ఉకోటు వాసు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిసిసి అధికార ప్రతినిధి చింతల మోహన్ రావు


రేగటి రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-డోన్

ఇటీవల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రేగటి రాజశేఖర్ రెడ్డి ఎంపికైన సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహంలోని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ కలిసి శాలువతో సన్మానం చేసి మెమోంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో డోన్‌కి సబ్ కోర్టు తీసుకురావడంలో విశేషంగా కృషి చేశారని అన్నారు. న్యాయవాదులు అందరూ కలిసి మళ్లీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రేగటి రాజశేఖర్ రెడ్డిని గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ కోర్టుకు నూతన భవనం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాడని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎం. నాగభూషణం రెడ్డి, న్యాయవాది విశ్వనాథ్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, యువ పారిశ్రామికవేత్త క్వాలిటీ అబ్దుల్లా పాల్గొన్నారు.


చంద్రా రాజేశ్వరారావు చింత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

ప్రజాశక్తి - నంద్యాల

సిపిఐ నాయకులు చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతిని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు, ఇన్సాఫ్ నాయకులు అస్లాం బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. జనసేవాదళ్ స్థాపించి రౌడీల గుండెల్లో రైళ్ల పరిగెత్తించారన్నారు. తన యావద్ ఆస్తిని పేదలకు పంచిన త్యాగశీలి అని కొనియాడారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగించాలన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని కైప గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆదివారం మండలం లోని కైప గ్రామ శివారులోని బిజ్జి తిమ్మయ్య స్వామికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ తిరుపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కైప గ్రామం శివారులోని బిజ్జి తిమ్మయ్య స్వామి వారికి కాపుల పల్లె మహేష్ మొక్కుతీర్చుకొనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాపులపల్లె మహేష్, కాపుల పల్లె నాగేశ్వరరావు, కాపులపల్లె చిన్న పుల్లయ్య కాపులపల్లె శ్రీను, కాపులపల్లె సుబ్బలక్ష్మి రెడ్డి, కైప గంగినేని ప్రతాప్ యాదవ్, పోసాని శంకర్ రెడ్డి, కాపులపల్లె నామాల వెంకట కష్ణయ్య, కాపులపల్లె శ్రీనివాసులు (బుగ్గారెడ్డి) వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరుబావికి మరమ్మతులు

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గత రెండు రోజులుగా మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్న తాగునీటి పథకాన్ని సర్పంచ్ పెద్ది రమణయ్య తక్షణమే స్పందించి మరమ్మతులు పూర్తిచేసి గ్రామ ప్రజలకు నీటిని అందించారని సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆదివారం తెలిపారు. వేసవికాలంలో ప్రజలు నీటి ఎద్దడికి గురి కాకుండా సర్పంచ్ సకాలంలో స్పందించారని అన్నారు.


మరమ్మతులు చేస్తున్న దృశ్యం

అందరికీ అత్యవసర చికిత్సలు అందుబాటులోకి

- డాక్టర్ రవి కృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజలందరికీ అత్యవసర చికిత్సలు అందుబాటులోకి రావాలి అని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అన్నారు. నంద్యాల ఐఎంఎ ఆధ్వర్యంలో, నంద్యాల క్రిటికల్ కేర్ సెంటర్, ఇండస్ హార్ట్ ఇనిస్టిట్యూట్, నంద్యాల ఇంటెన్సివ్ ట్రామా కేర్ ఆసుపత్రిల నిర్వహణలో నంద్యాలలో రెండు రోజుల పాటు సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశ మందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో అత్యంత ఆధునిక వైద్య సదస్సు


జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కష్ణ

నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సదస్సులో అత్యంత ఆధునిక వైద్య విధానాలు, చికిత్సా ప్రక్రియలపై పలు రాష్ట్రాల నుండి హాజరైన వైద్యులకు అవగాహన, శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అన్నీ ప్రాంతాల్లో ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రాకేష్ రెడ్డి, నంద్యాల క్రిటికల్ కేర్ సెంటర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి,డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రావు, ఐ ఎం ఎ మహిళా విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ,డాక్టర్ సౌజన్య, డాక్టర్ మాధవి, డాక్టర్ చరిష్మా పాల్గొన్నారు.సదస్సులో వివిధ నగరాల నుండి వచ్చిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ నిపుణులు వైద్యులు సంపత్, రాజశేఖర్ చక్రవర్తి, సామవేదం శ్రీనివాస్, ఘన శ్యామ్, ప్రదీప్,సునీల్ పాండ్య, జహంగీర్, అషిమా, సుబ్బా రెడ్డి వివిధ అంశాలపై ప్రసంగించారు. సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 250 మంది వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

రజక సంఘం

ప్రజాశక్తి - బనగానపల్లె

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని నూకల రెసిడెన్సిలో రజక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులుగా కలం నాగేంద్ర రజకును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ రజక చేతుల మీదుగా నియామక పత్రాన్ని నాగేంద్ర అందుకున్నారు. అనిల్ కుమార్ మాట్లాడు తూ రజకులు నేటి సమాజంలో కూడా కుల వివక్ష గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చడం లేదన్నారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నాగేంద్ర రజక మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను నాకు అప్పచెప్పినందుకు జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనీల్ కు కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లాలో రజక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రజకుల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తామని తెలిపారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేసి, రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.


నాగేంద్రకు రజక సంఘం జిల్లా అధ్యక్షులుగా డిక్లరేషన్ పత్రం ఇస్తున్న జాతీయ అధ్యక్షులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - శిరివెళ్ళ

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు వార్డులలో వరుసగా మూడవరోజు రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి యామాగురప్ప ఆధ్వర్యంలో కిక్కిరిసిన జన సందోహం మధ్య తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఇదేమి కర్మ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 13వ వార్డు, బీసీ కాలనీలలో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికై తమ జేబులు నింపుకోవడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కనీసం పబ్లిక్ ట్యాపులు, డ్రైనేజీ కాలువలను, ప్రధాన వీధులలో పరిసరాల శుభ్రతను వీధి బల్బులు వేయలేని గత్యంత స్థితిలో స్థానిక పాలకులు ఉన్నారని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పసుల రామకృష్ణ, పిపి లింగమయ్య నివాసంలో ఆమె విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న మా భవిష్యత్తు



కార్యక్రమం ద్వారా స్టిక్కర్లు అంటిస్తే అభివృద్ధి కనిపించదని, అబివృద్ధి చేస్తే ప్రజలే గుండెల్లో దాచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



బెట్టింగ్ మాయజాలంలో యువత

ప్రజాశక్తి – శిరివెళ్ల

ఐపీఎల్ కొత్త సీజన్ ప్రారంభం కావడంతో యువత బెట్టింగ్ మాయాజాలంలో పడ్డారు. ఒక్కసారిగా బెట్టింగ్ దందా చాపకింద నీరులా విస్తరిస్తూ పడగవిప్పి బుసలు కొడుతోంది. శిరివెళ్ళ మండలం యర్రగుంట్ల గ్రామంలో సూర్య ప్రకాశ్,బాబు, సాధక్ హుసేన్ ,శివ,మరో నలుగురిపై కేసులు నమోదు చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ వున్న యువత ఈ మాయదారి బెట్టింగ్ ఉచ్చులో పీకలదాక కురుకుపోయి అటు ఎంతో అమూల్యమైన డబ్బును కోల్పోవడంతో పాటు, ఇటు చదువులను ఆటకెక్కిస్తూ అదోగతిపాలు అవుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. అయితే ఈ బెట్టింగ్ జాడ్యాన్ని, జూదాన్ని అరికట్టడానికి పోలీసు డిపార్ట్మెంట్ వారు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికి అవేవి కూడా పూర్తిస్థాయిలో సత్ఫలితాలను ఇవ్వకపోవ్వడం అత్యంత దురదృష్టకరమైన విషయం. అన్నింటికి మించి ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై, అడుగుజాడలపై సరిఅయిన పర్యవేక్షణ కొరవడటం, మొబైల్ ఫోన్లను వారికి అప్పనంగా అప్పజెప్పి చోద్యం చూస్తుండటంతో విద్యార్థులు సెల్ ఫోన్లను ఉపయోగించి బెట్టింగ్ అనే ఈ అనాగరిక క్రీడకు పదే పదే అజ్యం పోస్తూ, దాసోహం అవుతూ, పెడ దారిన పయనిస్తూ తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కొండంత,గంపెడు ఆశలపై నీళ్ల చల్లుతుండటం ఎంతైనా బాధాకరమైన విషయం. విద్యార్థులు క్రికెట్ మ్యాచ్‌లు ఆడటం, చూడటంలో ఏ మాత్రం తప్పు లేదు కాని ఇలా వేలం వెర్రిలా క్షణికావేశంలో మంచి ఏదో, చెడు ఏదో కూడా తెలుసుకోలేని ఈ తెలిసి తెలియని పసివయస్సులో బెట్టింగ్ అనే మాయదారి జూదంలో అడుగుపెట్టడమే కాదు, అందులో నుంచి బయటపడలేక ఒక్కొక్కసారి ఆ అనాగరిక పోకడ మూలాన వేలాది,లక్షలాది రూపాయలు పోగొట్టు కొంటున్నారు. ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారు యువత. ఉన్నత చదువులు చదువుకొని దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాల్సిన నేటి యువత, విద్యార్థులు బెట్టింగ్‌లాంటి విషక్రీడలో కాలు మోపుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళ్ళు తెరచి, నిద్రాణావస్థ నుండి మేల్కొని తమ పిల్లలను వారి మానాన వారిని విచ్చలవిడిగా వదిలివెయ్యకుండా, కాస్తంత భాద్యతతో వ్యవహారిస్తూ వారిని అనుక్షణం ఒక కంట కనిపెడుతూ వారి ఉన్నత, ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాట వేయాల్సిన గురుతర భాద్యత ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంతైనా వుంది. ఏమైనా పోలీసు డిపార్ట్మెంట్ వారు సైతం ఈ బెట్టింగ్ అనే ఈ విష మాయాజాలన్ని పెంచి పోషిస్తున్న వారిపై కొరడా గుళిపించి, వారి భరతం పట్టి, ఈ అనాగరిక క్రీడను కుక్కటి వ్రేళ్ళతో సహా పేకలించేందుకు నడుం బిగిస్తే ఈ సమాజం, ఈ సమాజంలోని యువతకు ఎంతో గొప్ప మేలు చేసినవారవుతారని మేధావులు అంటున్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా బెట్టింగ్ నిర్మూలనకు తమ వంతుగా ప్రయత్నం చేయాలి.



తిప్ప భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి : వ్యకాసం

ప్రజాశక్తి - ఆత్మకూరు

నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామంలో తిప్ప భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పకీరు సాహెబ్, వి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని మల్యాల తిప్ప భూములను జెసిబితో సదులు చేస్తున్న భూములను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పీ పకీరు సాహెబ్, వి వేణుగోపాల్ మాట్లాడుతూ మల్యాల గ్రామంలోని తిప్ప భూమి అయిన 172వ సర్వే నెంబర్ భూములను కొందరు అధికార పార్టీ నాయకులు దర్జాగా చదును చేసుకోవడం శోచనీయమని విమర్శించారు. గతంలో ఇదే భూములను కొందరు సదును చేసుకొని ఎకర లక్షల రూపాయలకు అమ్ముకోవడం జరిగిందన్నారు. అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ రెవెన్యూ అధికారులు అండదండలతో ప్రభుత్వ భూములను అమ్ముకొని సొమ్ము చేసుకోవడాని అడ్డుకోవాల్సిన అధికారులే నాయకులకు వత్తాసు పలకడం దారుణం అన్నారు. గతంలో గ్రామంలో, గ్రేజింగ్ ల్యాండ, పశువులకు మేత కొరకు కేటాయించబడ్డ ఈ భూమి అన్యాక్రాంతం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అర్హులైన పేదలకు భూములు పంచాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమిలేని పేదలను సమీకరించి భూములు పంచుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, వెంకటేష్, వల్లి, మా బాష, తదితర రైతులు పాల్గొన్నారు.

యువగళంకు కదలి రావాలి : టిడిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు బేతంచర్ల మండలంలోని పార్టీ శ్రేణులు అందరూ కదలి రావాలని తెలుగుదేశం పార్టీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి కోరారు. ఆదివారం బేతంచెర్ల మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈనెల 13న నారా లోకేష్ పాదయాత్ర అనంతపురం జిల్లా నుండి కర్నూలు జిల్లాలో ప్రవేశింపబోతున్న సందర్భం గా మండలంలోని ప్రతి నాయకుడు స్వాగతం పలకడానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమలేశ్ చౌదరి, చంద్రశేఖర్ చౌదరి, సుధాకర్ చౌదరి, నంద్యాల మధు, శివకుమార్, సిమెంట్ నగర్ రాముడు, శేఖర్, జాకిర్ల, తదితరులు పాల్గొన్నారు.


పుట్టిన రోజు వేడుకలు జరుపు కుంటున్న దృశ్యం

విన్సెంట్ ఫెర్రర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -ప్యాపిలి

మండల కేంద్రంలో ఆర్‌డిటి సంస్థ ఫౌండర్ విన్సెంట్ ఫెర్రర్ 103వ జన్మదిన వేడుకలు రంగాపురం సర్పంచ్ సుబ్బారెడ్డి, ఉమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏకలజీకల్ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సిబ్బంది మురళి, సుధాకర్ రెడ్డి, బాలాజి ఫీల్డ్ సిబ్బంది, రామచంద్రారెడ్డి, ఆదోని డివిజన్ పరిధిలో గ్రామల ఈడీసీ సభ్యులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలో ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మానవాళి కోసం సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా మండలం లోని చాగలమర్రి పట్టణంలోని చర్చ్‌లతో పాటు ముత్యాలపాడు, పెద్దవంగలి, పెద్దబోధనం,మద్దూరు తదితర చర్చీలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చ్ ఫాదర్స్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంది. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళ్లుగా ఆచారంగా వస్తోంది. ఆ ఉపవాసాలు ఈస్టర్ పర్వదినం రోజుతో ముగుస్తాయి. ఈ నలభై రోజులు తాము ఉపవాసం ఉండి పొదుపు చేసిన ఆహార పదార్థాలు, నగదును పేదలకు ఈస్టర్ పర్వదినం నాడు భక్తిపూర్వకంగా క్రైస్తవులు దానమిస్తారని పలువురు క్రైస్తవులు తెలిపారు. ఈ పండుగను పురస్కరించుకుని అన్ని చర్చిలను అందంగా తీర్చిదిద్దారు. **రుద్రవరం:** మండల కేంద్రం రుద్రవరంతో పాటు పలు గ్రామాలలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. **పాములపాడు:** మండలంలోని ఆయా గ్రామాలలో క్రైస్తవులు ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహిం చుకున్నారు. ఏసుక్రీస్తు చిందించిన రక్తానికి గుర్తుగా యువత రంగులు ఒకరికొకరు రంగులు చల్లుకొని వీధుల గుండా రంగుల బండ్లను తిప్పారు. **నందికొట్కూరులో..** పట్టణంలోని ఏబీమ్ పాలెం చర్చిలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రెవ. ఇమ్మానియేల్ వాక్య సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కే సంజన్న, వైస్ ప్రెసిడెంట్ బి శేఖర్, సెక్రెటరీ కుమార్ రాజా, ట్రెజరర్ రాజ్ కుమార్ (సన్నీ), జాయింట్ సెక్రటరీ చిన్న నాగరాజు,సంఘ పెద్దలు దేవదాసు, సుదర్శనం, ఎబినేజర్, అమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు. **సంజామల:** మండలంలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించుకున్నారు. **బండి ఆత్మకూర్:** మండలంలో యేసు క్రీస్తు పునరుద్దాన పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆర్‌సిఎం. సిఎస్ఐ ఏసన్న మినిస్ట్రీస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **ప్యాపిలి:** ఘనంగా ఈస్టర్ వేడుకలను మండలంలో నిర్వహించారు. పాస్టర్ రాజు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ సంఘ సభ్యులు ఆశీర్వాదం, రామచంద్రుడు,దావీదు, దానియేలు, ఆనంద్, రాజు, సురేష్ బాబు, మణిరాజ్ పాల్గొన్నారు. **డోన్ :** ఈస్టర్ పండుగ శుభ సందర్భంగా ప్రార్థన సమయం నిర్వాహకులు జాన.ప్రభాకర్ కుటుంబంతో కలిసి సిఎస్ఐ చర్చి నందు ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. **ఆత్మకూర్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలను నిర్వహించుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


రుద్రవరంలోని సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు


. ప్యాపిలి: చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్


పాములపాడులో..

సిఎం జగన్‌తోనే సంక్షేమం


ఆళ్లగడ్డ : బుక్‌లెట్‌ను అందజేస్తున్న దృశ్యం

5వ పేజీ తరువాయి..

ఆళ్లగడ్డ : జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా పట్టణ కన్వీనర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, చిన్నపిల్లల వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని భావనారాయణ స్వామి వీధి, లింగమయ్య వీధి , కోవెలకుంట్ల రోడ్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి నాలుగు సంవత్సరాలలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించి జగన్ స్టిక్కర్లను గోడలపై అతికించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్ని అవస్థలు పడ్డారో వైకాపా ప్రభుత్వానికి గత టిడిపి ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరించారు. అనేక చోట్ల ప్రజలు సానుకూలంగా స్పందించి జగనన్న ప్రభుత్వం బాగుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి శేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి కౌన్సిలర్ వరాలమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బేతంచర్ల : జగనన్నే మా నమ్మకం మా భవిష్యత్తు కార్యక్రమం బేతంచర్ల పట్టణంలోని ఐదవ సచివాలయం పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో బేతంచెర్ల పట్టణ కన్వీనర్ మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాల వారందరికీ అందించే విధంగా కింది స్థాయి కార్యకర్తల నుండి ఎంతో చురుగ్గా పనిచేయడం జరుగుతుం దన్నారు. హనుమాన్ నగర్ కాలనీలోని ముస్లిం మైనార్టీ వారు స్మశాన వాటిక స్థలం కావాలని చైర్మన్ దృష్టికి తీసుకురాగా హనుమాన్ నగర్ కాలనీలోని కనుమ కింది కొట్టాల గ్రామ నికి వెళ్లేదారిలోని స్మశాన వాటికను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుభాన్, మధు, కాశీం, ఖాజా, హుస్సేన్, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ళ: మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైసిపి నేత మెర్వ నాగ భూషణం రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని వైసీపీ స్టిక్కర్ లను గడప గడపకు సెల్ ఫోన్ లకు అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి బాబు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారదలు, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డోన్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని పాతపేటలోని ఏడవ వార్డు నందు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని అకౌంట్‌కే చేరుతుందని అన్నారు. డోన్ పట్టణాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు.


శిరివెళ్ళ: స్టిక్కర్లను అంటిస్తున్న దృశ్యం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ


బేతంచర్ల : జగనన్నే నా నమ్మకంలో చైర్మన్ చలం రెడ్డి





పత్తికొండ చెరువు కడుగొమ్ము, తూమును కబ్జా చేసిన స్థలంలో పైపులు నాటి చేపట్టిన షెడ్ నిర్మాణం

కొత్త సారథులు వస్తున్నారు..

- పాలనపై పట్టు బిగిస్తారా..? - కలెక్టర్, జెసిలు ఇద్దరూ మహిళలే...

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఇటీవల అనేక మార్పులకు చర్యలు చేపట్టింది. జిల్లాలకు కొత్త కలెక్టర్లను, ఎస్పీలను, జెసిలను నియమించింది. ఈ మేరకు కర్నూలు కలెక్టర్, జెసి, ఎస్పీలను మార్పు చేసింది. కలెక్టర్, జెసిలుగా రెండు స్థానాల్లో మహిళా అధికారులను నియమించింది. కొత్త సారథులు పరిపాలనపై పట్టు బిగిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

ఉమ్మడి కర్నూలు జిల్లా అనంతరం ఏర్పడిన కర్నూలు జిల్లాకు ఏడాది తర్వాత కొత్త కలెక్టర్, జెసిలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఉన్న కలెక్టర్ పి.కోటేశ్వరరావును ఇక్కడ నుంచి బదిలీ చేసి ఆయన స్థానంలో జి.సృజనకు కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. అలాగే జెసి రామ సుందర్ రెడ్డిని బదిలీ చేసి ఆయన స్థానంలో వికాస్ మర్మత్‌ను నియమిస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టిన 24 గంటల సమయం ముగియకుండానే రాత్రికి రాత్రే ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేసి నారపరెడ్డి మౌర్యకు ఇక్కడి బాధ్యతలు అప్పగించారు. గతంలో నారపరెడ్డి మౌర్య ఉమ్మడి కర్నూలు జిల్లాలో హౌసింగ్ జాయింట్ కలెక్టర్‌గా ఏడాది పాటు బాధ్యతలను నిర్వహించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నంద్యాల జెసిగా బదిలీ అయ్యారు. అక్కడ సెలవుపై వెళ్లి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తుండగా తిరిగి కర్నూలు జెసిగా పోస్టింగ్ పొందారు.

అభివృద్ధికి నోచని కర్నూలు జిల్లా



కలెక్టర్ సృజన



జెసి నారపరెడ్డి మౌర్య

జిల్లా విభజన అనంతరం కర్నూలు జిల్లా ఎలాంటి అభివృద్ధికీ నోచుకోని పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతం నిత్యం కరువు, కాటకాలతో అల్లాడుతోంది. పశ్చిమ ప్రాంతంలోని దాదాపు 18 మండలాలు సాగునీటి సౌకర్యాలు లేక, పంటల సాగు లేకుండా ఉంది. ఈ ప్రాంతం నుంచి తుంగభద్ర, వేదవతి నదులు ప్రవహిస్తున్నా సాగునీటి ప్రాజెక్టులు లేక తీవ్ర దుర్భిక్షంతో పశ్చిమ ప్రాంతం అల్లాడుతోంది. అక్షరాస్యత శాతంలో కూడా దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలాల్లో పశ్చిమ ప్రాంతంలోని మండలాలు నిలవడం బాధాకరం. ఈ ప్రాంతంలో ఓర్వకల్లు పారిశ్రామికవాడ ఉన్నప్పటికీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు ఇప్పటికీ రాలేదు. పారిశ్రామికవాడ నామమాత్రంగానే మారింది. అనేక సమస్యలతో అల్లాడుతున్న కర్నూలు జిల్లాకు ఇప్పుడు మహిళా సారథులు నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి ఇద్దరు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరిపాలనపై కూడా పట్టు బిగించి అనేక అంశాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

వైసిపి నాయకునిపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యేకు ఆయకట్టు రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎమ్మెల్యే మాటలను ధిక్కరించి నిర్మాణాలు చేపడుతున్న వైసిపి నాయకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరారు. పత్తికొండలోని సర్వేనెంబర్ 602-2 లో 184.5 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. వర్షాకాలంలో చెరువుకు అధిక నీరు వస్తే బయటకు వెళ్లడానికి కడుగోమును ఏర్పాటు చేశారు. ఈ కడుగోము ముందు 1.5 ఎకరాలు ఖాళీ భూమి ఉంది. దీని విలువ మార్కెట్లో రెండు కోట్లు పలుకుతుంది. దీనిని ఆక్రమించేందుకు పట్టణానికి చెందిన అధికార పార్టీకి చెందిన సాబ్డిన్ నూర్‌బాషా పథకం పన్నాడు. ఆ స్థలంలోకి చెరువు కడుగోము నీరు రాకుండా చెరువు మట్టిని తవ్వి రాత్రికి రాత్రే చదును చేయడం ప్రారంభించాడు. దీనిపై వివిధ వార్తాపత్రికల్లో వరుస కథనాలు రావడం పై పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించి కబ్జా జరిగిన చెరువు ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఇంత పెద్ద ఎత్తున మట్టి వేసి చెరువు కడుగోము తూము ప్రాంతాలను పూడ్చివేస్తుంటే సంబంధించిన మైనర్ ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సామాన్య రైతులు ఒక ట్రాక్టర్ మట్టి చెరువులో నుండి తీసుకొని వెళ్తే కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేసే అధికారులు ఇంత పెద్ద ఎత్తున మట్టి వేసి చెరువును తూమును కడుగొమ్మును పూడ్చి వేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. గతంలో చెరువు తూము కడుగోము ప్రాంతం ఎలా ఉంటే అలా చేయాలని మైనర్ ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. చెరువు కబ్జా చేసేందుకు వేసిన మట్టిని వారం రోజుల్లోగా తొలగించాలని లేకపోతే సంబంధించిన శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను తమ పార్టీవారైనా వేరే ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ కబ్జా చేసిన స్థలంలో నిర్మాణం చేపడుతున్న గాని చర్యలు తీసుకుపోవడంతో రైతుల నుంచి పలు రకాలుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠ్యపుస్తకాల సిలబస్ మార్చే
ప్రయత్నం మానుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాలు ద్వారా చరిత్ర సిలబస్‌ను మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా కోరారు. ఆదివారం కర్నూలు సుందరయ్య భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి చరిత్రను మార్చేందుకు కుట్ర పన్నుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. సిలబస్‌ను క్రమబద్ధీకరించేందుకు విద్యార్థులపై భారాన్ని తగ్గించేందుకు ఇలా ప్రవేశపెడుతున్నామని ఎన్‌సిఇఆర్‌టి చీఫ్ చేస్తున్న విచిత్రమైన వాదన పూర్తిగా తప్పుదారి పట్టించేదిగా ఉందన్నారు. చరిత్రను మతోన్మాద ధోరణులతో తిరిగి రాయడానికి చేస్తున్న కుట్ర అని వారు కేంద్ర ప్రభుత్వంపై మొండిపడ్డారు. మొగల్ సామ్రాజ్యం గురించిన మొత్తం అధ్యయనాలను తొలగించడం ద్వారా చరిత్రను వక్రీకరించే మెజార్టీవాదుల ధోరణి ఇది నొక్కి చెబుతుందని వారు అన్నారు. మహాత్మా గాంధీ హత్య తదనంతరం ఆర్ఎస్ఎస్ నుండి నిషేధించిన దానికి దారి తీసిన పరిస్థితులకు సంబంధించిన కీలకమైన పాఠ్య భాగాలను తొలగించాలని ప్రభుత్వం భావించిన తీరు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ ఇచ్చిన హింసాత్మక పాత్రను తెరిచి పెట్టే ఉద్దేశంతోనే ఈ పాఠ్యపుస్తకాలను సవరించేందుకు ప్రస్తుత ప్రయత్నాలు చేపట్టినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇది చాలా హేయమైన చర్య అన్నారు. పాత పాఠ్య పుస్తకాలను పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను జిల్లా కమిటీ సభ్యులు అమర్, వీర, అంజి, విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

బాల్యం నుంచే సువార్త బోధ చేసిన క్రీస్తు

- డాక్టర్ ఆర్. ప్రశాంతి శ్యామ్

- ఎస్టీ బిసి కళాశాల ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

సర్వ మానవాళి పాపం నుండి విముక్తి పొందాలని, రక్షణ పొందాలని తండ్రి చిత్తం మేరకు ఈ లోకానికి వచ్చిన క్రీస్తు బాల్యం నుండే దేవుని రాజ్య సువార్తను ప్రకటించారని ఎస్‌టి బిసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. ప్రశాంతి శ్యామ్ అన్నారు. ఆదివారం తెల్లవారు జామున స్థానిక ఆర్ఎస్ కూడలి లోని యెహోవా షమ్మా చర్చిలో జరిగిన సూర్యోదయ ఆరాధనలో ఆమె పాల్గొని ఈస్టర్ సందేశాన్ని అందించారు. క్రీస్తు సిలువ శిక్షకు గురైన సందర్భాన్ని 'గుడ్ ఫ్రైడే" గాను, మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజును "ఈస్టర్" గా క్రైస్తవులు జరుపుకుంటారు. ఇదే సందర్భంలో ఈస్టర్ రోజు తెల్లారుఝామున ఆయా చర్చిలలో స్త్రీలంతా ప్రత్యేకంగా కూడుకొని సూర్యోదయ ఆరాధనను జరుపుకుంటారు. ఈ క్రమంలో యెహోవా షమ్మా చర్చిలో జరిగిన సూర్యోదయ ఆరాధన లో డాక్టర్ ఆర్ ప్రశాంతి శ్యామ్ పాల్గొని క్రీస్తు శ్రమలు, శిలువ మరణం, మరణాన్ని జయించి లేచిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చర్చి గాయక బృందం, సంపత్ కుమారి, జయంతి, హెప్సీబ, కేతురా, సౌజన్య, విమలమ్మ, రేఖ ప్రత్యేక గీతం ఆలపించారు.

మురుగు కుంటగా మేయర్ వార్డు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 19వ వార్డు సోమిశెట్టి నగర్ లోని శిరిడి సాయి నగర్ పార్క్ కొట్టాల సమీపంలో డ్రైనేజీ కాలువలు లేక మురికి కుంటగా మారింది. పందులు చనిపోయి వారాల తరబడి అవుతున్నా పట్టించుకునే వారు లేరు. దోమలతో, పందులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించేందుకు సిపిఎం బృందం ఆదివారం వార్డు కార్యదర్శి బి.రాధాకృష్ణ అధ్యక్షతన సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, వార్డు పార్టీ నాయకులు ఎస్.మాలిక్ బాష, ఇఎల్ఎస్ .రత్నమ్మ, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్ స్థానిక కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పేద ప్రజలు ,మధ్యతరగతి ప్రజలు డ్రైనేజీ కాలువలు లేక, పందులు చనిపోయిన పట్టించుకునే వారు లేక దుర్వాసనతో, దోమలతో అనారోగ్యాల పాలవుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు, బి.రాధాకృష్ణ మాట్లాడుతూ కర్నూలు నగర మేయర్ వార్డులోనే ఇలాంటి పరిస్థితి ఉండడం దారుణమని అన్నారు. పందులు చనిపోయి వారాల తరబడి దుర్వాసన కొడుతున్నా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడం, 19వ వార్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోని మేయర్ సిగ్గుపడాలని అన్నారు. రోజు స్వచ్ఛభారత్ అంటూ ప్రజల చెవులు చిల్లులు పడేలాగా మైకులు పెట్టుకుని ఉపన్యాసం ఇస్తున్న మేయర్ మొదట మీ వార్డ్ లో ప్రజలు ఎదుర్కొంటున్న పందుల సమస్య, రోడ్ల సమస్య డ్రైనేజీ కాలువల సమస్యను పరిష్కారం చేయాలని ప్రజలను అనారోగ్యాలనుండి కాపాడాలని డిమాండ్ చేశారు.లేదంటే వార్డు ప్రజలను సమీకరించి మేయర్ ఇంటి ముందు బైఠాయించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు కార్యకర్తలు బాష, స్వాములు, జయన్న, నరసింహా, సురేష్,కాలనీవాసులు పాల్గొన్నారు.



ఇళ్ల మధ్య ఉన్న మురుగు కుంటలు

ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- తుగ్గలి



ఆర్‌డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు ఆదివారం మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఆర్‌డిటి వ్యవస్థ మండలంలో చేసిన సేవలు ఎన్నిటికి మరువరానివని సిపిఐ మాజీ మండల కార్యదర్శి రోళ్లపాడు వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఈశ్వర్ అన్నారు. మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ఆర్‌డిటి సంస్థ పేదల కోసం ఉచితంగా గృహాలను నిర్మించడమే కాకుండా, ఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ హాలు కూడా నిర్మించారన్నారు. ప్రభుత్వాలు చేయని విధంగా పేదలకు అన్ని సహాయ సహకారాలు అందించిన ఘనత ఆర్‌డిటి సంస్థకు దక్కిందన్నారు. అదేవిధంగా పేద విద్యార్థుల కోసం లక్షలాది రూపాయలు ఇచ్చి ఉన్నత చదువులను చదివిస్తుందన్నారు. అలాంటి మహానుభావులకు పేదలురుణం పడి ఉండాలని వారు కోరారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



కర్నూలు నగరంలోని వడ్డగేరి నందు ఉన్న మస్జీద్-ఎ-మార్కస్ ఆహ్లే హదీస్ మస్జీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పాల్గొన్నారు. మస్జీద్ పెద్దలతో కలిసి దువా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు 10వ కార్పొరేటర్ యూనుస్ బాషా, హజ్ కమిటీ మెంబెర్ మంజూర్ హాఫిసాబ్, షఫీ ఖాన్, మెహబూబ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు పవిత్రం

టిడిపి కర్నూలు ఇన్చార్జి టిజి. భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన ఉపవాస దీక్షలు పవిత్రమైనవని టిడిపి కర్నూలు ఇంచార్జి టి జి భరత్ అన్నారు. నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న మసీదులో నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనకు టిడిపి ఇన్చార్జి టిజి.భరత్ హాజరయ్యారు. టిజి. భరత్‌కు మసీదు పెద్దలు స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలను టిజి.భరత్ విరమింప చేశారు. టిజి.భరత్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెలరో జులపాటు ఉపవాస దీక్షలను ఆచరించడం అభినందనీ యమని తెలిపారు. జమీర్, మోసిన్, ఫారీద్, రెహమాన్, షమీర్, అఖిల్, మెహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అశోక్ నగర్ లోని మసీదులో నిర్వహించిన పాల్గొని ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలను విరమింప జేశారు.

జిల్లా వ్యాప్తంగా ఈస్టర్ వేడుకలు



సిఎస్ఐ చర్చిలో ప్రసంగిస్తున్న బిషప్ పుష్పలలిత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పవిత్ర ఈస్టర్ పండుగను జిల్లావ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని చర్చిలో ఈస్టర్ పండుగ పురస్కరించుకొని తెల్లవారుజామునే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం కూడా ప్రత్యేక ప్రార్థనలను క్రైస్తవులు ఆచరించారు. దాదాపుగా నెలన్నర రోజులపాటు ఉపవాస ప్రార్థనలను ఆచరించి ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత గురువులు క్రీస్తు పునరుద్ధానం గురించి బైబిల్ లోని పలు అంశాలను వివరించారు. మత గురువులు బైబిల్లోని అనేక ప్రాంతంలో చర్చలను విద్యుత్ దీపాల తో అలంకరించారు.



ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు దీవెనలు అందిస్తున్న పాస్టర్

ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు చర్చి పెద్దలు సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

క్రీస్తు పునరుత్థానం సందర్భంగా కర్నూలు నగరంలోని సిఎస్ఐ చర్చి, హోసన్న మందిరం, సిసిఎస్ చర్చి, స్టాంటన్ చర్చ్, ఏలోహీమ్ చర్చి, బేత్నాయం చర్చిలను ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సందర్శించి క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు చర్చి పాస్టర్లకు ఈస్టర్ డే శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా ఆయనకు చర్చి కమిటీ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో డివిఎంసి మెంబెర్ ప్రభుదాస్, జమ్మన్న, శ్రీను, కృపా, మనోహర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉండాలి

ప్రజాశక్తి-తుగ్గలి

ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు శాంతియుతంగా ఉండాలని పాస్టర్లు సువర్ణ రావు, సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలి రాతన, జొన్నగిరి, మారెళ్ల, పెండెకల్లు తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు ఆలకించాలన్నారు. ఆయన శాంతి స్థాపనకు ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని, పాపాలకి దూరంగా ఉండాలని, మనుషుల మధ్య ఉన్న ద్వేశాలను తొలగించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజు, భగవంతుప్ప, మారెళ్ల నాగన్న, నారాయణ సంఘ పెద్దలు పాల్గొన్నారు.



సందేశం ఇస్తున్న డాక్టర్ ఆర్. ప్రశాంతి



నన్నూరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం : టిడిపి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర ఆర్యవైశ్య ముఖ్య నాయకులు వెల్లడించారు. రాష్ట్ర ఆర్యవైశ్య ముఖ్యుల సమావేశం ఆదివారం కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు, టిడిపి వ్యవస్థాకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముకులు హాజరయ్యారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు టిడిపి ఇన్చార్జి టిజి. భరత్, రాష్ట్ర టిడిపి వాణిజ్య సెల్ అధ్యక్షులు డుండి రాకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యలపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. అధికారం చేతిలో ఉందని జగన్మోహన్ రెడ్డి వైశ్యుల మధ్యన గ్రూపులు పెట్టి విడదీసేందుకు కుట్రచేస్తున్నారని అన్నారు. వారి కుట్రలో కొంతమంది పావులుగా మారారని, వైశ్యసోదరులంతా ఐకమత్యంగా ఉంటే ఎంతటి వారినైనా ఎదుర్కొనడం సాధ్యమౌతుందన్నారు. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాలలో వైశ్యసోదరులు బలంగా ఉన్నారని, గెలుపు ఓటములు నిర్ణయించే బలం మనకుందన్నారు. టిడిపి తరుపున పోటీచేసే అభ్యర్థుల విజయానికి ప్రతి వైశ్యసోదరుడు కృషిచేయాలని కోరారు. టిజి.భరత్, లాంటి యువకులు ముందుకు రావాలన్నారు. ప్రస్తుత, యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌కు వైశ్య సోదరులు అండగా నిలవాలన్నారు. నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, కెవి.ఫణిరాజ్, బాబు, రాఘవేంద్ర, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు బి.శ్రీనివాస్, పల్లబోతు వెంకటేశ్వర్లు, వక్కలగడ్డ మల్లికార్జున, అత్తలూరి సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టి.భరత్



మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో కైపపద్మలతారెడ్డి, తదితరులు

ప్రజలకు ఎల్లవేళలా జగనన్న అండ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలకు నిత్యం సంక్షేమ పథకాలను అందజేస్తూ ఎల్లవేళలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని 17 వ వార్డు కార్పొరేటర్ కైప పద్మలత రెడ్డి అన్నారు. ఆదివారం వార్డ్ లోని 42 వ సచివాలయం పరిధిలో 5,6,7 క్లస్టర్స్ నందు జగనన్న సూచనల మేరకు వైసిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు కార్పొరేటర్ కైప పద్మలతరెడ్డి, ఇంఛార్జి వెంకట రామిరెడ్డి, కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఒక వరం

మా నమ్మకం నువ్వే జగనన్న ప్రారంభం

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలం చెంచు ఎర్రగుడి గ్రామంలో సచివాలయ కన్వీనర్ ఆర్.లక్ష్మీ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గృహసారథులు, వాలంటరీస్ జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి క్రిష్ణగిరి మండలం, ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి, కురువ సంఘం డైరెక్టర్ సుకన్యవెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి బాల వెంకటరాముడు చాకలి బాలు రామాంజనేయులు సంఘాల అనుమంతు, బాల రాముడు, సుధాకర్, రామాంజనేయులు, రమేష్ గౌడ్, గోపి పెద్ద మధు చిన్న మధు, గృహ సారథుల వాలంటీర్స్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ వారికి జరిగిన మంచిని తెలిపారు. వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందు ఎన్ఎస్‌యుఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు నాగ మధుయాదవ్ ఆవిష్కరించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వీరేష్ యాదవ్ , శ్రీనివాస్, రాయలసీమ యూనివర్సిటీ అధ్యక్షులు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరయ్య, వెంకటేష్ ఈరన్న, సాయి, మాలిక్, ఠాగూర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నోటా.. జగన్ మాట

- వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి

ప్రజాశక్తి - కౌతాళం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటా, ప్రతి నోటా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేరు వినిపిస్తోందని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి పేర్కొన్నారు. ఆదివారం గృహ సారథుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వం పాలన గురించి, జగన్మోహన్ రెడ్డి పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికీ తెలియాలని ఉద్దేశంతో తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన 'జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం, నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఏ విధంగా అందుతున్నాయో, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రజలు మళ్లీ జగన్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. పాలన పట్ల ప్రజల మద్దతు పెరుగుతోందని చెప్పారు. సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, నాయకులు చౌదరి బసవరాజ్, వెంకోబా, రామన్న, అబ్దుల్ సమద్, భీమేష్, వడ్డే హుస్సేని పాల్గొన్నారు.

నిధులు, నీటి వాటా కోసం ఆందోళనలు

- ఆర్‌హెచ్‌ఎఫ్ నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - ఆదోని

ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు, నీటి వాటా కోసం ఆర్‌హెచ్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వక్తలు స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని అనంత మంగళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు యుజి.శ్రీనివాసులు, వక్తలు చంద్రశేఖర్, ఎస్ఎం.బాష, ఆదినారాయణ, రాజు, నల్లా రెడ్డి, షేక్షావలీ, హనుమాన్ సింగ్ మాట్లాడారు. 'అప్పర్ భద్ర' రూపంలో రాయలసీమకు అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించడం తగదన్నారు. ఎన్నికల దృష్ట్యా కర్ణాటకకు అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో జాతీయ హోదా కల్పిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన నిధులను, వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే వివిధ ప్రజా సంఘాలతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయిస్తామన్నారు. స్వార్థ ప్రయోజనాలకు ప్రజలను బలి చేయడం తగదన్నారు.

స్వకుళ సాళిలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఆదోని

స్వకుళ సాళి సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయా పార్టీల నాయకులను త్వరలో సంప్రదించి వివరిస్తామని నాయకులు తెలిపారు. ఆదివారం ఆదోని స్వాకుళ సాళి యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జీహ్వేశ్వర విద్యాలయంలో సమావేశం నిర్వహించారు. జమ, ఖర్చుల వివరాలు సమర్పించి సభ్యులందరూ ఆమోదం పొందిన అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సంఘం అధ్యక్షులుగా జిందే గోవింద రావు, కార్యదర్శి సపారే నాగరాజ్‌ను ఎన్నుకున్నారు. యువజన సంఘం ఉపాధ్యక్షులు సాకరే గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలో తమ సామాజిక వర్గం అధికంగా ఉందన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. సంబంధిత ఆయా సంఘాల నాయకులతోపాటు జీవిత కాల సభ్యులు 70 మంది పాల్గొన్నారు.



కమిటీని అభినందిస్తున్న నాయకులు

సత్వరమే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- జగనన్న కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

పేదలందరికీ సొంతింటి కల సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, సత్వరమే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఆదోని పట్టణ పేదల గృహ వసతి సౌకర్యార్థం నిర్మితమవుతున్న జగనన్న కాలనీని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండగిరి లేఅవుట్ ప్లాట్లలో పట్టణ వాసులకు 10 వేల మందికి సెంటు చొప్పున పట్టాలు ఇచ్చామన్నారు. పేదలు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రాకపోవడంతో జెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించిందని తెలిపారు. మొదటి విడతగా 5 వేల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇక్కడ నిర్మాణాలను పరిశీలించగా కొంత నిదానంగా జరుగుతున్నట్లు తెలుస్తోందని అన్నారు. ఇప్పటివరకు 4900 గృహాలకు పనులు మొదలు కాగా 3800 గృహాలు లెన్త్ భీమ్ వరకు పనులు జరిగాయన్నారు. అనుకున్న ప్రకారం కనీసం 2 వేల గృహాల నిర్మాణం పూర్తయితే త్వరలో పేదలకు అందజేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కాలనీలో తాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని చెప్పారు. సుమారు రూ.13 కోట్ల వ్యయంతో జగనన్న కాలనీలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు కూడా శ్రద్ధ చూపి నిర్మాణాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తంతో పాటు మరో రూ.35 వేలు అదనంగా ఇస్తే టాయిలెట్, బాత్‌రూం కూడా నిర్మాణం చేయిస్తామని కాంట్రాక్టర్ చెబుతున్నారని, అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే లబ్ధిదారులకు గృహాలు అప్పగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు నరసింహమూర్తి, అధికారులు ఉన్నారు.



నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఏసుక్రీస్తు పునరుత్థానం ఘట్టాన్ని మండలంలో ఈస్టర్ పండగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ వేడుకల్లో భాగంగా క్రైస్తవులు చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ప్రాజెక్ట్ క్రైస్ట్ ఆఫ్ ఇండియా చర్చిలో వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పాస్టర్లు రాజారత్నం, జాన్ వెస్లీ, ప్రేమ్ కుమార్, మేసిక్, ప్రకాశం, రామన్న, ఫాదర్ లిజో, శ్రీను, చిదానంద, రాజేష్‌లు తమ తమ చర్చిలలో ప్రార్థనలు చేశారు. జగదీష్ స్వామి, ముకుంద, ఈరన్న, వీరస్వామి, రాజేష్, రామన్న, వెంకటేష్, సంఘ పెద్దలు, మహిళలు, యవ్వనస్తులు పాల్గొన్నారు.



ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న వైసిపి నాయకులు

మసీదు నిర్మాణానికి విరాళం



నగదును అందజేస్తున్న చిన్న ముద్దోల్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని మొట్టివీధిలో ముస్లింలు నూతన మసీదు నిర్మాణం చేపట్టారు. ముస్లింలు ఎవరికి తోచినంత వారు విరాళం సేకరించి చేపట్టిన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మిగిలిన పనుల నిమిత్తం మహాత్మ శ్రీగంజిహల్లి బడేసాహెబ్ దర్గా పీఠాధిపతి సయ్యద్ చిన్న ముద్దోల్ రూ.50,116 విరాళాన్ని ఆదివారం మసీదు మతపెద్దలకు అందజేశారు. తనవంతుగా విరాళాన్ని అందజేసిన సయ్యద్ చిన్న ముద్దోల్‌ను మసీదు పెద్దలు శాలువా, పూలమాలతో సన్మానించారు. హఫీజ్ రఫీక్, ఎస్ఎన్.మాబువలీ, అల్లబ, ఉస్మాన్, కట్టుబడి ఖలీల్, షబ్బీర్, బడేసా పాల్గొన్నారు.

నేడు సబ్ స్టేషన్ ముట్టడి : టిడిపి

ప్రజాశక్తి-ఆలూరు

పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ సోమవారం ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి, నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు టిడిపి మండల కన్వీనర్ అశోక్ ఆదివారం తెలిపారు. టిడిపి రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచులు నిరసన కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు.

వేధింపులు తాళలేక ప్రియుడితో కలిసి...

భర్తను చంపిన భార్య

- వివాహేతర సంబంధమే కారణమా..? - మ్యాన్ మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి - మంత్రాలయం

వేధింపులు తాళలేక మహిళ ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన సంఘటన మంత్రాలయం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మాధవరం గ్రామానికి ఉప్పర నారాయణ హత్యకు, భార్య ఉప్పర వరలక్ష్మికి మరో వ్యక్తితో ఉన్న వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు తెలిపారు. ఆదివారం సిఐ శ్రీనివాసులు, ఎస్ఐలు వేణుగోపాల్ రాజు, కిరణ్ బాబు తెలిపిన వివరాల మేరకు... మాధవరం గ్రామానికి చెందిన ఉప్పర వరలక్ష్మి తన భర్త ఉప్పర నారాయణ (35) కనిపించడం లేదని జూన్ 30, 2022న మాధవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 25న కూలీ పనులకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ కాల్ డేటా ఆధారంగా కేసు ఛేదించినట్లు పోలీసులు పేర్కొన్నారు. విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ఉప్పర నారాయణ మద్యానికి అలవాటు పడి భార్య ఉప్పర వరలక్ష్మిపై అనుమానంతో రోజూ వేధించేవారని, ఇతర మహిళల పట్ల, సొంత కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల విసుగు చెందిన భార్య వరలక్ష్మి ప్రియుడు చిన్న గోవిందుతో కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లు పేర్కొన్నారు. సి.బెళగల్ గ్రామంలో ఫొటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్న మారందొడ్డి గ్రామానికి చెందిన చిన్న గోవిందుతో గల వివాహేతర సంబంధం ఉన్నందున ఇద్దరూ కలిసి పథకం వేశారని చెప్పారు. ఉప్పర నారాయణను కర్నూలుకు తీసుకెళ్లి స్పృహ లేనంతగా మద్యం తాగించి రైల్వే పట్టాలపై పడుకోబెట్టగా రైలు తలపై పోవడంతో మృతి చెందారని తెలిపారు. ఇద్దరినీ ఎమ్మిగనూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించారని పేర్కొన్నారు. మహిళ వివాహేతర సంబంధం చివరకు భర్తను బలి తీసుకుందని, ఇలాంటి కేసును ఛేదించిన పోలీసులు ప్రజల నుంచి అభినందనలు అందుకుంటున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు



మాట్లాడుతున్న సర్పంచి లతశ్రీ

కొత్త పంచాయతీకి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించరా..?

- అధికారుల తీరుపై అట్టేకల్లు సర్పంచి ఆగ్రహం

ప్రజాశక్తి - ఆస్పరి

కొత్త పంచాయతీల పునర్విభజనలో భాగంగా బిల్లేకల్లు నుంచి కొత్తగా ఏర్పడిన అట్టేకల్లు పంచాయతీకి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అట్టేకల్లు సర్పంచి లతశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అట్టేకల్లు పంచాయతీ ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించడంలో జాప్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి పనులు దొరకక తెలంగాణ, బెంగళూరు ప్రాంతాలకు వలసలు వెళ్తుంటారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండా గ్రామంలో ఉపాధి పనులను ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. స్థానిక నాయకుల ప్రమేయం మేరకే ఉపాధి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించ లేకపోతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి పంచాయతీ సమ్మతి మేరకు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించి పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

నేడు వాహనాల వేలం పాటలు...

- సిఐ ఈశ్వరయ్య

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు సర్కిల్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలకు సోమవారం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు సిఐ ఈశ్వరయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పత్తికొండ డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు హాలహర్వి పోలీసు స్టేషన్ ఆవరణలో ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హోళగుందకు చెందిన ఫోర్ వీలర్-1, త్రీవీలర్స్-2, టూ వీలర్స్-82 వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటిలాగే రూ.3 వేలు ప్రవేశ రుసుంతోపాటు ఆధార్, ఇతర ఐడి ప్రూఫ్‌తో వచ్చి వేలం పాటలో పాల్గొని సొంతం చేసుకోవాలని కోరారు.



చీలిన కొండ రాళ్లు

ఎండవేడికి చీలిన నరసింగప్ప కొండరాళ్లు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న నరసింగప్ప (నర్సప్ప) కొండ రాళ్లు ఎండ వేడిమికి వేడెక్కి ఆదివారం సాయంత్రం హఠాత్తుగా పెద్ద శబ్దంతో చీలి పగుళ్లు ఏర్పడ్డాయి. శబ్దం రావడంతో కొండ దగ్గరికి వెళ్లి చుట్టుపక్కన ఇళ్ల ప్రజలు ఈ చీలికలను గమనించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చీలికల వల్ల పైన ఉన్న కొండ రాళ్లు కిందికి దొర్లి పడితే చుట్టుపక్కన ఉన్న ఇళ్లకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకుండా పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాజగోపురం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం రాజగోపురం నిర్మాణానికి విరాళం ఇచ్చినట్లు అర్చకులు ప్రకాష్ స్వామి తెలిపారు. ఆదివారం కర్నూలు నగరానికి చెందిన విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.1,01,700 విరాళంగా ఇచ్చినట్లు చెప్పారు. దాతల పేరున దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాండ్ పేపర్‌తో పాటు లడ్డు ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. పుణ్యక్షేత్రంలో రాజగోపురం నిర్మాణంతో పాటు నిత్యాన్నదాన కార్యక్రమం, అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. భక్తులు విరాళాలు అందించి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో ఏకాగ్రత పెంపు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఏకాగ్రత పెంపొంది చదువుల్లో రాణిస్తారని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. రాంజల చెరువు సమీపంలో ఉన్న భాష్యం-2 బ్రాంచి వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు కాంతార, రాఖీ సినిమాల్లోని సన్నివేశాల ద్వారా సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను కళ్లకు కట్టినట్లు విద్యార్థుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. నాసా నిర్వహించిన పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త వై.ప్రతాప్ బహుమతి ప్రదానం చేశారు. జెడిఒ అనిల్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేస్తామని, విద్యార్థులు భావితరాలకు ఉపయోగపడేలా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డివిజినల్ ఇన్‌ఛార్జీ రవివర్మ మాట్లాడారు. ప్రతి విద్యార్థీ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా పట్టుదలతో, క్రమశిక్షణతో చదివితే విజయం సొంతం అవుతుందన్నారు. ప్రిన్సిపల్ సదాశివ, వైస్ ప్రిన్సిపల్ అంజి, జెడ్‌సిఒ సంగీత, ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నేమకల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2009-10 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు. పాత జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకుంటూ, పాఠశాలలో చదివినందుకు తాము ఉన్నత స్థాయిలో ఉన్నామని విద్యార్థులు అందరూ సంతోషించారు. తమ పాఠశాల కర్నూలు జిల్లాలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. ఈరోజు ఒక్కొక్కరు ఒక్కో స్థాయిలో ఉన్నామంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహమే కారణమని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం, విద్యార్థులతో పాటు తమ తోటి ఉపాధ్యాయులను 13 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో స్థాయిలో ఉండడం, తమకు గర్వించదగ్గ విషయమని తెలిపారు. అందులో తమ విద్యార్థి ప్రేమ్ కుమార్ నేమకల్ గ్రామానికి ప్రస్తుత సర్పంచిగా ఉండడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు. ఉపాధ్యాయులు శివరాం రెడ్డి, నారాయణస్వామి, రంగన్న శారద, శోభారాణి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో 2009-10 సంవత్సరం విద్యార్థులు



పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

ఘనంగా వాగీష తీర్థుల మధ్యారాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు వాగీష తీర్థుల మధ్యారాధనను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని నవ బృందావన గడ్డలోని వాగీష తీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేశారు. అనంతరం బృందావనానికి పంచామృతాభిషేకం, అభిషేకం, తులసీ అర్చన వంటి పూజలతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం వాగీష తీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు ముద్రాదరణతో, ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.



కేక్ కట్ చేస్తున్న సభ్యులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

- ఆర్‌డిటి కోసిగి ఏరియా టీం లీడర్ కృష్ణయ్య

ప్రజాశక్తి - కోసిగి రూరల్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ఆర్‌డిటి కోసిగి ఏరియా టీమ్ లీడర్ కృష్ణయ్య తెలిపారు. ఆదివారం కోసిగిలోని దుర్గా నగర్ 9వ వార్డు ఎస్సీ కాలనీలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 103వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలవ్యాప్తంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. మొక్కవోని సంకల్పంతో 1969లో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)ని ఆరంభించారని తెలిపారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 50 ఏళ్ల ఆర్‌డిటి ప్రస్థానం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేలాది గ్రామాలకు విస్తరించిందని చెప్పారు. విద్య, విజ్ఞానం, వైద్యం, శిక్షణ, ఉపాధి రంగాల ద్వారా ఆర్‌డిటి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఆర్‌డిటి ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు చిరస్మరణంగా నిలిచిపోయాయని వక్తలు కొనియాడారు. 'స్పందించు.. సహాయం అందించు' అనే కార్యక్రమం ద్వారా ఈ కాలనీవాసులు సొంతంగా ముందుకొచ్చి సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఆర్‌డిటి సిబ్బంది ఈరన్న, ఆ కాలనీవాసులు పాల్గొన్నారు.

విఆర్ఎ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - హొళగుంద

అనారోగ్యంతో మృతి చెందిన విఆర్ఎ కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని హెబ్బటం విఆర్ఎ తలారి నాగేశప్ప అనారోగ్యంతో మృతి చెందారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఆర్ఐ దినోజ్ కుమార్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రభుత్వ తక్షణ సహాయం కింద రూ.15 వేలు దహన సంస్కారాల నిమిత్తం అందజేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు సిద్ధాలింగప్ప, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, తలారులు తిక్కయ్య, వీరనాగప్ప, జయప్ప పాల్గొన్నారు.